క్లుప్తంగా

ఉత్సాహంగా బండ్ల గిరక పోటీలు



మాగనూర్: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం గ్రామస్తులు బండ్ల గిరక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వివిధ గ్రామాల వారు పాల్గొన్నారు. ఇందులో వడ్వాట్‌కు చెందిన గుడిసే రంగప్పకు చెందిన ఎద్దులు 361ఫీట్లతో మొదటి బహుమతిగా 25తులాల వెండి, నంది విగ్రహం గెలుపొందారు. ద్వితీయ బహుమతి చిట్యాలకు చెందిన నవీన్ గెలుపొందగా నిర్వాహకులు రెండు మాసాల బంగారం బహుమతిగా అందించారు. తృతీయ బహుమతి మన్నపూరం గ్రామానికి చెందిన తిమ్మప్ప రూ. 8116 నగదు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐగా శివశంకర్



నారాయణపేట రూరల్: పేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి.శివశంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సీసీఎస్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. నెల రోజుల కింద బదిలీపై వచ్చి ఇక్కడ పనిచేస్తున్న భగవంత్‌రెడ్డి హైదరాబాద్ (చార్మినార్) పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని పీఎస్‌లలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారంతో ముందుకు పోతామన్నారు. దొంగతనాలు, ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి, మహిళల రక్షణకు పనిచేస్తామన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోస్గి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని పోలీసులకు అప్పగించారు. శనివారం గుండుమాల్ మండల పరిధిలోని వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకున్నారు. తనిఖీ చేయగా ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌పై కేసునమోదు చేసినట్లు ఏఎస్సై బాలయ్య తెలిపారు.

విద్యుత్ ప్రమాదానికి గురై యువకుడు మృతి

దామరగిద్ద: విద్యుత్ ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ముస్తాపేటకు చెందిన రఘుగౌడ్ (35) తన ఇంటిపై ఉన్న టీవీ కేబుల్ వైర్‌ను తొలగిస్తున్న సమయంలో విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ వసంత సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం పేట ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక మాజీ సర్పంచ్ లాలప్ప, అంజిలయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్ కోరారు.

11మంది డైరెక్టర్ల ఎన్నిక

నారాయణపేట: నారాయణపేటలో శనివారం జరిగిన జిల్లా ఫిషర్ మాన్ కో - ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికల్లో 11మంది సభ్యులు ఎన్నికైనట్లు జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ టైటస్ పాల్ తెలిపారు. ఈ ఎన్నికైన 11మంది పాలకవర్గ సభ్యుల నుంచి 12న జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష, ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు. డైరక్టర్లుగా ఎన్నికైన వారిలో ఉషనప్ప, నీరటి నర్సింహులు నాయుడు, కె.సరోజా, ఆంజనేయులు, ఆనంద్, ఏ. శ్రీనివాసులు, కాంతుకుమార్, వెంకటేష్, రామకృష్ణ, విజయ్‌కుమార్ ఉన్నారు.

ఇళ్ల మధ్య మురుగు

మరికల్: మండల కేంద్రంలోని హనుమాన్ వాడ వెళ్లేరోడ్డు పక్కన అస్తవ్యస్థమైన డ్రెయినేజీతో ఇళ్ల మధ్యన మురుగు చేరిన అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రత్యేక అధికారి, కార్యదర్శిల నిర్లక్ష్యంతో సమస్యలు పెరుకుపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ లేక పోవడంతో ఇళ్ల మధ్యన మురుగు చేరి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.



వేగంగా పన్నుల వసూలు

- నియోజకవర్గంలో రూ.1.16 కోట్ల చెల్లింపు
- ఇంకా రావాల్సింది రూ.16.76 లక్షలు
- వందశాతం వసూలు దిశగా అడుగులు



ఇంటి పన్ను వసూలు చేస్తున్న కార్యదర్శి (ఫైల్)

మరికల్: ఇంటి పన్నులు వసూళ్లలో లక్ష్యానికి చేరుకోవడంలో అధికారులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. పేట నియోజకవర్గంలో ఇప్పటికే అనుకున్న లక్ష్యం వైపు పన్ను వసూలు చకచకా సాగుతున్నాయి. 2023- 24 ఆర్థిక సంవత్సరం ఈ నెలతో ముగియున్న నేపథ్యంలో పన్నుల వసూళ్లలో లక్ష్యం చేరుకోవడం కోసం అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. మార్చి చివరిలోగా ప్రతి గ్రామంలోనూ వందశాతం పన్నులు వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పన్నుల వసూళ్లలో రాష్ట్రస్థాయిలో నారాయణపేట జిల్లా రెండో స్థానంలో ఉండగా నియోజకవర్గం వరకు వచ్చేసరికి మొదటి స్థానంలో నారాయణపేట మండలం ఉండటం గమనార్హం.

నియోజకవర్గంలో ఇలా...

పేట నియోజకవర్గంలో 95 పంచాయతీలు ఉండగా మొత్తం పన్నులు రూ.1,33,33,506 వసూలు కావాలి. ఇప్పటి వరకు రూ.1,16,57,106 వసూలు చేశారు. ఇంకా రూ.16,76,400 పన్నులు రాబట్టాల్సి ఉంది. ప్రతి గ్రామ పంచాయతీలో వందశాతం మార్క్ చేరుకునేందుకు కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడం, ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేపట్టడంతో ఇంత పురోగతి నెలకొంది. ఇంటి పన్నుల విషయంలో అధికారులు ప్రతివారం నిర్వహిస్తున్న సమీక్షలు కూడా ఇందుకు దోహదం చేశాయి. నియోజకవర్గంలో మొదటి స్థానంలో నారాయణపేట మండల ఉండగా.. రెండో స్థానంలో దామరగిద్ద, మూడో స్థానంలో మరికల్, నాలుగో స్థానంలో ధన్వాడ మండలాలు పన్నుల వసూలు చేపట్టాయి.

పన్నుల వసూలు ఇలా..

మండలం	పం చా. య. లు	పన్ను లక్ష్యం	వసూలు (రూ.లలో..)
నారాయణపేట	28	39,05,361	34,98,993
దామరగిద్ద	30	34,86,281	33,55,489
మరికల్	17	34,27,820	30,78,439
ధన్వాడ	20	25,14,044	17,24,185

పంచా.య.లు: పంచాయతీలు

లక్ష్యం చేరుకుంటాం..

ఇంటి పన్నుల విషయంలో ప్రతి గ్రామంలో వందశాతం లక్ష్యం పెట్టుకొని కార్యదర్శుల ద్వారా వసూలు చేయిస్తున్నాం. రాష్ట్రంలో నారాయణపేట జిల్లా పన్నులు వసూలు చేయడంలో రెండో స్థానంలో ఉంది. వందశాతం చేరుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో సఫలమవుతాం.

– సుధాకర్‌రెడ్డి, డీఎల్‌పీఓ, నారాయణపేట

వైభవంగా రథోత్సవం



నిడుగుర్తిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



మాగనూర్‌లో..

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తిలో గౌరిశంకర ఆలయం ఆధ్వర్యంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. రథానికి రంగురంగు పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తులు రథాన్ని లాగారు. అంతకుముందు మహాశివరాత్రి సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 38మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యశోదమ్మ, ఎంపీటీసీ రాఘవరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బట్టి శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రెడ్డి, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజ్వార్‌లోని పరమేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి పంచామృతాభిషేకం, హోమం, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. మండలంలోని వీరభద్రేశ్వర ఆలయం, ఆయోధ్యనగర్ శివాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు సుధాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, డా సుభాష్, తోటప్ప, దత్తురావు, డా రఘు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉపవాస దీక్షలు చేపట్టిన మహిళలు ప్రత్యేక వంటకాలతో నైవేద్యాలను సమర్పించి దీక్షలు విరమించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని వాడ్వట్‌లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయంలో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు రథానికి రంగురంగు పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తులు రథాన్ని లాగారు. కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.



ఊట్కూరులో..

కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు



వర్కూర్‌లో టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువు కాపరులు గాలికుంటు నివారణ టీకాలను వినియోగించుకోవాలని పశువైద్యురాలు యశోద సూచించారు. శనివారం మండల పరిధిలోని వర్కూర్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయా గ్రామాల పశుసంపదకులు తప్పకుండా వారి పశువులకు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినయ్ కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ధన్వాడ: మండలంలోని రామకిష్టాయిపల్లిలో శనివారం సీసీ రోడ్డు పనులను మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.10లక్షలు సీసీ రోడ్డుకోసం కేటాయించినట్లు తెలిపా రు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, శివరెడ్డి, నారాయణరెడ్డి, రాజు, గోపాల్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ సోదరుడి ఆరోగ్యం కోసం పూజలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని శ్రీరాంనగర్ శివాలయం వద్ద శనివారం సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఆరోగ్యం మెరుగుపడాలని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. మండల నాయకులు రవికుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఆయన గుండెపోటుకు గురై ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నాడు. ఆరోగ్యం మెరుగుపడాలని కాంగ్రెస్ తరుపున ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆ యన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగం, అశోక్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



మక్తల్: మహిళ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏకలవ్య స్పోర్ట్స్ చైర్మన్ విశ్రాంతి పీఈటీ గోపాలం ఆధ్వర్యంలో ఖోఖో పోటీలు నిర్వహించగా శనివారం గెలుపొందిన మహిళలకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయి మహిళ ఖోఖో క్రీడల్లో గెలుపొందిన వారికి జిల్లాలో 14 మహిళ జట్లు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి కల్వకుర్తి జట్టుకు పదివేలు, ద్వితీయ స్థానం కర్ని జట్టుకు రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో రూప, సౌమ్య, స్వరూప, రెహానాబేగం, పుష్ప, శ్రీలత, శిల్ప, దామోదర్, వరలక్ష్మి, జయ, అనిత, భాస్కర్, సింధు, శివశంకర్‌రెడ్డి, అనిత పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న రైతులు

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో శనివారం భారతీయ కిసాన్‌సంఘ్ సభ్యత్వనమోదును నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రైతుల వద్ద సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ మేరకు.. మండల కార్యదర్శి మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై బీకెఎస్ ముందుండి పోరాడుతుందని ఆయన తెలిపారు. 200మంది రైతులతో సభ్యత్వం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, అశోక్, భీంరెడ్డి, వెంకటయ్య, రాజీవ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏఎస్ఐ బాలయ్య

నారాయణపేట రూరల్: సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుండటంతో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ బాలయ్య సూచించారు. మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో శనివారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థినులు, మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై తెలుసుకుని ఉండాలన్నారు. ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి పాల్గొన్నారు.

ఘన సన్మానం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాలె మహ్మద్ కుటుంబం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌ను ఘనంగా సన్మానించారు. బెక్కరి అనిత, మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ రొహమాన్, జాకీర్, అవేజ్ అహ్మద్ పాల్గొన్నారు.

మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉత్తమ మహిళా పారిశుద్ధ్య కార్మికులను చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ సన్మానించారు. వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ పవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురులింగం, రవీందర్‌రెడ్డి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ వజ్రకుమార్‌రెడ్డి, మెప్మా సీఓ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న ఉత్సవాలు



మద్దూరులో మల్లన్న జల్టి ఊరేగింపు

మద్దూరు: మండల కేంద్రంలోని కావలిగేరిలో మల్లన్న స్వామి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకున ఉదయం మల్లన్న కల్యాణం నిర్వహించారు. ఈమేరకు.. స్థానిక పాతబస్టాండ్ నుంచి జల్టి ఊరేగింపు గ్రామంలో కొనసాగింది. అనంతరం స్వామివారి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లప్ప, తిరుమలప్ప, భీమప్ప, నర్సింహులు, అంజిలప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సిద్దేశ్వర స్వామి జాతర



సిద్దేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న భక్తులు

మద్దూరు: నాగిరెడ్డిపల్లిలో సిద్దేశ్వరస్వామి జాతర ఉత్సవాలు శనివారం భక్తి శ్రద్ధలతో కొనసాగాయి.. రెండు రోజులపాటు సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, పల్లకిసేవా చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి శివారాత్రి ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామానికి చెందిన భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, కృష్ణ, భక్తులు బాలయ్య, నర్సింహులు, గోపాల్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూరు: శ్రీశైలం దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాగిరెడ్డిపల్లికి చెందిన సత్యానారాయణను శనివారం హైదరాబాద్ మలక్‌పేట్ కేర్ ఆస్పత్రిలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. బాధితుడు సత్యానారాయణ తన స్నేహితుడు కర్రెప్ప కలిసి బైక్‌పై శ్రీశైలం దర్శనానికి శుక్రవారం బయలుదేరాడు. రాత్రి నాగర్‌కర్నూల్ సమీపంలో వెళ్తుంగా అడవి పందులు ఢీకొనడంతో కిందపడ్డారు. దీంతో సత్యానారాయణకు తీవ్ర గాయాలు కాగా చికిత్సకు హైదరాబాద్ కేర్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆస్పత్రిలో సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యులు నర్సింగప్ప, శేఖర్‌గౌడ్, గోవిందులతో మాట్లాడి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఊట్కూరు: ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మక్తల్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సాయంత్రం ఊట్కూరు, తిప్రాస్‌పల్లి గ్రామాల్లో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సమయంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి బయాందోళనలకు గురికావొద్దని, పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎన్నికలను శాంతియుతంగా జరిగేవిధంగా చర్యలు చేపడుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని ఎంపీగా గెలిపిద్దాం



నారాయణపేటలో స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట: చల్లా వంశీచందర్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంపై శనివారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు శరణప్ప, గోపాల్‌నాయక్, వెంకటయ్య, రాములు, నారాయణరెడ్డి, మొనప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వ: చల్లా వంశీచందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపిద్దామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్‌లో తన వాణిని ప్రజాగొంతుకను వినిపిస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన గెలుపుకోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ సుమన్, కృష్ణారెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, శరణప్ప, మహేష్, వివేక్‌వర్ధన్‌రెడ్డి, రవికుమార్, సంజీవరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి ఉన్నారు.

ధన్వాడ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్. వంశీచంద్‌రెడ్డిని కేటాయించడంపై సంతోషం వ్యక్తం చేస్తు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయం సాధిస్తారని మండల అధ్యక్షుడు నరహరి అన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, రాంచంద్రయ్య, ఆనంద్‌గౌడ్, వేణు, రఘువేందర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, వెంకట్రాములు ఉన్నారు.



ధన్వాడలో బాణా సంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



కృష్ణాలో..

కృష్ణా: మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్. వంశీచంద్‌రెడ్డిని కేటాయించడంపై మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.అంతకుముందు క్షీరాలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజప్పగౌడ, సీనియర్ నాయకులు అన్వర్, సాగర్, పల్లె సురేష్, లక్ష్మీనారాయణగౌడ్, అసీఫ్, వీరేష్, నాగేష్, సబ్బీర్ ఆలీ, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సారథ్యంలో అభివృద్ధి సాధ్యం

ఆత్మకూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు మహార్ధశ చేకూరనుందని యూత్ కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు తుల సీరాజ్‌యాదవ్ అన్నారు. శనివారం ఆత్మకూర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ తోనే సుపరిపాలన సాధ్యమని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన పాలమూరు ప్రజా దీవెన సభకు రెట్టింపు స్థాయిలో కార్యకర్తలు చల్లా వంశీచందర్‌రెడ్డికి మద్దతు తెలిపాలని కోరారు. మత, జాతి విద్వేషాలను రెచ్చగొడుతూ పాలన కొనసాగిస్తున్న బీజేపీకి రోజులు దగ్గరపడ్డాయని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్‌కు రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు ఖాయమని అన్నారు. బాల్‌రాజు, శ్యామ్, రఘు, చిరంజీవి పాల్గొన్నారు.